మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## కల్వకుర్తి మున్సిపాలిటిని
# ఆదర్శంగా తీర్చిద్దితా

- 10 లక్షల నిధులతో ఓపెన్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జూలై 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దితా అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని 11 వార్డులో రూ.10 లక్షల నిధులతో ఓపెన్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని వార్డుల్లో సిసి రోడ్డులు, అండర్ గ్రౌండ్, ఓపెన్ డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమి పూజ చేసిన అనంతరం కాలనీ వాసులు పాండురంగ రెడ్డి, బొమ్మ ఆంజనేయులు తదితరులు ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహ్మద్ షేక్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, లింగారెడ్డి, సతీష్ గుప్త, జమ్ముల శ్రీకాంత్, వెంకటేష్, సురేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణాలకు
# స్థల పరిశీలన


గోదాం నిర్మాణాలకు స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త :** ఏదుల మండల కేంద్రం లో నూతన వ్యవసాయ గోదాంల నిర్మాణానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ గోదాంల నిర్మాణంతో ఏదుల, గోపాల్‌పేట్, రేవల్లి, మండలంలోని రైతులకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని అన్నారు. ఇందుకు సంబంధించిన భూసేకరణను త్వరిత గతినపూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదశించారు. కార్యక్రమంలో గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూరాలకు భారీ వరద

- 18గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల


జూరాల నుంచి విడుదలవుతున్న వరద

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. కర్ణాటక నుంచి గత నాలుగు రోజులుగా వరద తగ్గడంతో జూరాల గేట్లు మూసివేశారు. అయితే శుక్రవారం జలాశయానికి 1,15,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తిసామర్థ్యం 9.657టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.264 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.పవర్‌హౌస్‌కు 30, 498 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 71,604 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -1 కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 600 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,06,213 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## పాలమూరు బిడ్డే మరో 20 ఏండ్లు
# ముఖ్యమంత్రి

- అప్పడ చిన్నచూపు.. ఇప్పుడు ఎదుగుతుంటే ఏడుపు..
- వరిలో తెలంగాణ నెంబర్ వన్
- హైటెక్ సిటీకి ధీటుగా జటప్రోల్
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జటప్రోల్‌లో యంగ్ ఇండియా పాఠశాలకు శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రులు జూపల్లి, డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ భట్టి మల్లు రవి ఎమ్మెల్యేలు


బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై18, ప్రభాతవార్త:** "పాలమూరు జిల్లా అంటేనే చిన్న చూపుతో ఉండేవారు..ఇప్పుడు ఎదుగుంటే ఏడుస్తున్నారు, పాలమూరు బిడ్డే మరో 20ఏండ్లు రాష్ట్రాన్ని పరిపాలించడం ఖాయం, మహిళలు, ఆడబిడ్డలను ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్న ప్రభుత్వం" అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జటప్రోల్‌లో మదనగోపాలస్వామి ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. దేశంలోనే వడ్లు పండించడంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు మొదటి సంవత్సరంలోనే రుణమాఫీ చేసిన ఘనత తమకే దక్కుతుందని విడతల వారీగా కాకుండా ఒకేసారి రుణమాఫీ చేసింది తామేనని రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణాలు మాఫీ చేసిన ఘనత తమకే దక్కుతుదన్నారు. అలాగే తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా పథకం కింద ఇచ్చింది తామేనని... పామాయిల్‌ను ప్రోత్సహిస్తుంది తాము కాదా అని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ యంత్రాంగం రైతులు ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని... వడ్డీలేని రుణాలను ఆడబిడ్డలకు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. తాను గ్రామం నుంచే వచ్చానని... తనది కొండా రెడ్డిపల్లి అని పల్లెల్లో సమస్యలు తెలుసుననని వివరించారు. కోటి ముప్పై లక్షల జతల బట్టలు మహిళలకు అందించామని.. అది కాంట్రాక్టర్లకు అందించలేదని ఈ విషయంలో మహిళలకు ఆర్థిక స్వావలంభన చేస్తున్నట్లు తెలిపారు. టీచర్లు అటెండెన్స్ మా అక్కాచెల్లెళ్ళు తీసుకుంటున్నారని.. బడుల నిర్వహణను ఆడబిడ్డల చేతిలో పెట్టామని తెలిపారు. ప్రస్తుతం అంబాని, ఆదానితో పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్తు అందించేలా మహిళలకు అందించామని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సులో ఎవరైనా కిరాయి అడిగితే తన ఫొటో చూపించి ఆయనను అడగాల్సింది గా చెప్పాలని సీఎం తెలిపారు. ఆర్టీసీకి వెయ్యి బస్సులకు యజమానులను చేసింది తమ ప్రభుత్వమని... తమ అక్కాచెల్లెళ్ళకు ఆర్థిక స్వావలంభన కల్పించడం జరుగుతుందన్నారు. 2035 నాటికి ఒక మిలినయన్ డాలర్ ఎకానమీ కావాలని ప్రయత్నం చేస్తున్నానని... కోటి మంది ఆడబిడ్డలను మహిళా సంఘాల్లో చేరాలని అప్పుడే ఆర్థికంగా ఎదుగారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏడాదిన్నర కాలంలో దేశంలో మహిళల కోసం పాటుపడిన రాష్ట్రం దేశంలోనే లేదని.. ఈ విషయంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖలను పంపిస్తానని తెలిపారు. ఎల్బీ స్టేడియంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు తాము ఇచ్చామని.. ఒక్క తలకాయ తక్కువ ఉంటే చూపించమని సభలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు.. అలాగే లక్షల్లో ఉద్యోగాలు ఇచ్చి దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తామన్నారు. దీంతో పాటు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు వేస్తూ అందరికీ న్యాయం చేస్తున్నామని... 1.49 లక్షల ఎకరాలకు 70 లక్షల మంది రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల మేరకు రైతు భరోసా వేయడం ద్వారా వారి కళ్లల్లో ఆనందం చూసినం. పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పాం. దాంతో ఏడాది తిరిగేలోపు 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశంలోనే -మిగతా2లో..


బహిరంగ సభకు హాజరైన ప్రజలు

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- శిల్పారామంలో మహిళా శక్తి సంబురాలు
- హాజరైన కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై18, ప్రభాతవార్త:** కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహబూబ్ నగర్ పట్టణంలోని శిల్పారామంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో, విజయోత్సవాల్లో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళలను నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి వచ్చారని, ఒక అన్నగా అండగా నిలిచి మీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మీ విజయగాధలు చూసిన తర్వాత మహబూబ్ నగర్ మహిళా నగర్ అయిందన్నారు. 30వేల మహిళా సంఘాలు ఉన్నాయని, మయూరి కో ఆపరేటివ్ సొసైటి ఏర్పాటు కోసం వెంటనే నివేదికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేసిన కృషితో మహబూబ్ నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అయిందన్నారు. బిసి విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు కోసం మహిళా సంఘాల సభ్యులకు ఎకరం భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ప్రతి వ్యాపారంలో మహిళల భాగస్వామ్యం ఉండాలని,


మహిళలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి

తెలంగాణ రాష్ట్రానికి మహబూబ్ నగర్ మహిళా సంఘాల సభ్యులు ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, మండల సమైక్య నుండి ఒక బస్ ను కొనుగోలు చేసి ఆర్.టి.సి. కి అద్దెకు ఇచ్చామని దాని ద్వారా మహిళలకు ఆదాయం వస్తుందన్నారు. ఆదర్శ పాఠశాల ద్వారా రూ.20కోట్ల పాఠశాలల రిపేర్లు చేయించాం, యూనిఫాం మహిళ సంఘాల ద్వారా కుట్టడం జరుగుతుందన్నారు.

అనంతరం మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేశారు. బ్యాంకు లో ద్వారా 7 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన రుణాలను అందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు మహిళ సంఘ సభ్యుల కుటుంబ సభ్యులకు 10 లక్షల చొప్పున ఇరు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వివిధ మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన విజయవంతమైన మహిళలు లహరి, అనిత, వరలక్ష్మి, హేమలత, ఇర్ఫానా బేగం లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీఎ పిడి నర్సింహులు , డిఆర్డీఓ అదనపు పిడి శారద, సెర్ఫ్ డైరెక్టర్ కాశీ విశ్వేశ్వరయ్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్

- అదేబాటలో మరో ఇద్దరు కౌన్సిలర్లు
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి


సీఎం సమక్షంలో పార్టీలో చేరుతున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

**జడ్చర్ల, జూలై 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మరో ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కొన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో మెజారిటీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ వారే ఉండడంతో ఆ పార్టీకి చెందిన దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పదవి నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఆమె స్థానంలో పుష్పలతను బి.ఆర్.ఎస్ సభ్యులు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. గురువారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత నరసింహులు, బిఆర్ఎస్ పార్టీకే చెందిన కౌన్సిలర్ ఉమా వెంకటేష్, బీజేపీ కౌన్సిలర్ లలితా నాగరాజు శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లకు సభ్యత్వాలను అందజేసి,కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ అభివృద్ధి కోసం చైర్ పర్సన్, కౌన్సిలర్లు పార్టీలో చేరడం శుభ పరిణామం అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధి కోసం అనిరుధ్‌రెడ్డి చేపట్టిన పనులు నాకు బాగా నచ్చాయని, గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎక్కువ నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం తనను ఆకర్షించిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు పట్టణం మరింత అభివృద్ధి చెందాలనే తాను కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు పేర్కొన్నారు. వీరి చేరికతో జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయిందని చెప్పవచ్చు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మినాజ్, కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, రమేష్, రహీం నాయకులు గంటవంశీధర్‌రెడ్డి, ఫహద్, వంశీ చారి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల రైతు మహాధర్నా

- రైతుల పట్ల వివక్షత చూపిస్తే సహించే ప్రసక్తే లేదు
- రైతులకు కావలసిన ఎరువులను తక్షణమే సరఫరా చేయాలి
- మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మహాధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మక్తల్‌టౌన్, జూలై18 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణం లో బీఆర్ఎస్‌నాయకులు రైతుపక్షాన మహాధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీ రు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జాతీయరహదారిపై గంటసేపు కొనసాగిన మహాధర్నా రైతుల అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ముందుచూపుతో మనప్రాంతంలో రుద్రసముద్రం, గ్రామం గోదాంలు అందుబాటులో ఉన్నా వాటిని వినియోగించకుండా ఎరువుల కొరత కృత్రిమంగా సృష్టించి ముందుచూపులేని నాయకత్వం కాంగ్రెస్‌పాలనకే దక్కుతుంద ని విమర్శించారు. గంటసేపు సాగిన మహాధర్నాలో రైతులు ఎక్కడ కూడా సంతోషంగా లేర న్నారు. కాలువల్లో నీళ్ల వదిలి చెరువు నింపక ఉన్న కాలమంతా జూరాల నుండి కిందికి వదిలి ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుట్రలో ఇదొక భాగమని మండిపడ్డారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్వహించే విధానంలో ఒక టీఎంసీ సామర్థ్యం ఉన్న భూత్పూర్‌రిజర్వాయర్ నుంచి నాలుగుటిఎంసిల నీరు ఎలా తోడేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రైతులకు కాలువలద్వారా నీరు తీసుకెళ్తే భూమి కోల్పోయిన రైతులు పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు మేలు జరుగుతుందని ఇనుప పైపులను భూమిలో వేసి కొడంగల్‌కు నీరు దోచుకుని పోతామంటే ఊరుకునే ప్రసక్తే లేదని ఖండించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులను నిలువుగా మోసం చేసిందని ఆయన తెలిపారు. గత పదిరోజుల నుంచి యూరియాలేక రైతులు నానాఇబ్బందులు పడుతూ క్యూ లైన్‌లో పాసుబుక్కులు ఆధార్ కార్డులు తమ నిరాశనలను తెలియజేసిన ఈప్రభుత్వానికి ఏమాత్రం కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో కొమ్ముకై రైతులను కష్టాలపాలు చేయడం జరుగుతుందని ఇది తెలంగాణలో సాధ్యం కాదనే విషయాన్ని ఆయన గుర్తించుకోవాలని తెలిపారు. రైతుల పక్షాన మాట్లాడుతుంటే స్థానిక మంత్రి అజ్ఞానము చదువు ఏ మాత్రంలేని అవివేకుల తోటే ఏదో ఎదురు దాడి అంతమాత్రాన భయపడే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు. మంత్రిపదవి పొందిన మీరు ఈనియోజకవర్గంలో అభివృద్ధికోసం నిస్వార్థంగా పనిచేస్తేదానికి ఎప్పటికీ మేము మద్దతు ఇస్తామని తెలిపారు. చిల్లర మల్లార్ల అక్షరం జ్ఞానం లేని వాడితో మాట్లాడిస్తే నీ స్థాయి తగ్గుతుందని తెలిపారు నియోజకవర్గం ఏదైనాఅభివృద్ధి సాధించిందంటే అది చిట్టెం కుటుంబం ద్వారా సాధ్యమైంది ,విమర్శలకు పాల్పడితే అదేస్థాయిలో తిరిగి సమాధానం చెప్పడం ఖాయమని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మక్తల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న అనుమంతు, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.ఎల్లారెడ్డి ,మహేశ్వర్ రెడ్డి ,శివరాజ్ పటేల్ మాజీ జడ్పిటిసి అరవిందు సుధాకర్, జుట్ల శంకర్, అన్వర్‌హుస్సేన్, చదపురం అశోక్ గౌడ్, జుట్ల శంకర్, బండారి ఆనంద్ ,జుట్లసాగర్, మారుతి గౌడ్, సంత్ గౌడ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరెడ్డి, శంకర్‌రెడ్డి, మహమూద్, మనన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణానికి ముడి సరుకు అందించేందుకు
# తగిన చర్యలు తీసుకోవాలి


అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్

**గద్వాల టౌన్ జూలై 18, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మట్టిని అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల నిర్మాణం కొరకు కావలసిన ఇసుక మట్టి లభ్యత పై కమిటీ సభ్యులతో చర్చించడం జరిగినది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ గృహాలలబ్ధిదారులకు అవసరమైన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను, ఎనిమిది ట్రాక్టర్ల మట్టిని అందించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.100/, మట్టికి రూ.400/ చొప్పున వసూలు చేయాలన్నారు. వినియోగదారులు సంబంధిత తహసిల్దార్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సరఫరా ప్రక్రియ పూర్తిగా - మిగతా4లో..

## అధ్వానంగా రోడ్డు...
# ప్రయాణించడం ఎలా ?

**దేవరకద్ర, జూలై 18 ప్రభాతవార్త:** కౌ కుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి రైల్వే గేట్ వరకు రోడ్డు అద్వానంగా ఉండడంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రా మంలో బీటి రోడ్డుపై రాళ్లు పైకి తేల డంతో రోడ్డు అంతా గుంతలుగా ఏర్ప డి ఉంది. దీంతో వర్షం కురిసినప్పుడు ఆ నీరు అంతా గుంతలో నిండిపోయి ఉండడంతో రోడ్డు అంతా బురద మ యంగా మారింది. ఈ రోడ్డు మీద ప్ర యాణం సాగించాలంటే వారు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. ఇదే రోడ్డు నుంచి అటు దేవర కద్ర మహబూబ్‌నగర్, ఇటు కురుమూర్తి దేవస్థానానికి వేలాది మంది ఈ రోడ్డుపై నిత్యం వెళ్తూ ఉంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రహదారి ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్నప్పటికీ పాలకులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఆ రోడ్డులో ప్రయాణించే ప్రయాణికులు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై గ్రామస్తులు అటు ఆర్‌అండ్‌బి అధికారులకు, రైల్వే అధికారులకు, పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం దేవుడేరుగు, ఏదో ఒక రోడ్డు నిర్మాణం చేపడితే బాగుంటుందన్న భావన ప్రయాణికుల్లో వ్యక్తమౌతుంది.



బురదమయంగా, గుంతల మయంగా అద్వానంగా మారిన రోడ్డు

## నూతన రేషన్ కార్డులపై
# ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

### కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి

**ఊర్కొండ, జూలై 18 ప్రభాతవార్త:** నూతన రేషన్‌కార్డులపై కాంగ్రెస్‌ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీఎన్‌ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా కాలయాపన చేసి ఎంతోమంది పేదలకు ఇబ్బంది కలిగించిన ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి పేద కుటుంబానికి బియ్యం అందించాలనే ప్రధాన సంకల్పంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని.. ఇది దొరల ప్రభుత్వం కాదని, ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు ప్రతి సంక్షేమ పథకం అందించడానికి రేషన్ కార్డులు ఉపయోగపడతాయని ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతును రాజుగా చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, యువజన కాంగ్రెస్ నాయకులు మధు రెడ్డి, కొండల్, శ్రీశైలం, యూనుస్, షాకేర్, జగదీశ్ తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి

## జిల్లా గ్రంథాలయ నిర్మాణ
# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**గద్వాల టౌన్, జూలై 18, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జరుగుతున్న గ్రంథాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాస్ జిల్లా కేంద్ర గ్రంథాలయం గద్వాల భవన నిర్మాణ పనులు ఆగిపోయి ఉన్నాయనీ, వాటికి బిల్లులను మంజూరు చేసి త్వరగా గ్రంథాలయ భవనం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం గద్వాలలో పాఠకులు చదువుకోడానికి ప్రస్తుతం ఉన్న భవనం సరిపోవడం లేదని, గ్రంథాలయ పాఠకులకు అనుగుణంగా కొత్త భవన నిర్మాణం త్వరగా పూర్తిచేసి పాఠకులకు సౌకర్యంగా ఉండే నూతన గ్రంథాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకావాలని గ్రంథాలయ చైర్మన్ కోరారు.


కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**గండీడ్ జులై 18. ప్రభాతవార్త;** పెళ్లి చేసుకున్న ప్రతి ఆడపడుచుకు కళ్యాణ లక్ష్మి వర్తిస్తుందని గండీడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గండీడ్ మండల పరిషత్ కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 492 మందికి కొత్త రేషన్ కార్డులు, కొత్తగా రేషన్ కార్డులో 1618 మందిని యాడ్ చేయడం జరిగిందని మండల తహసిల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి. పిసిసి సభ్యులు నరసింహారావు, డిప్యూటీ తాసిల్దార్ మాధవి, కాంగ్రెస్ నాయకులు మల్లెపల్లి గోవర్ధన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలు భరోసా పథకంలో
# చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల టౌన్, జూలై18, ప్రభాతవార్త:** జిల్లా నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో చేరుటకు జియో ట్యాగ్ నెంబరు కలిగిన చేనేత కార్మికులు నిత్యం పనిలో ఉంటూ నిర్దేశించిన మేర చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహకం సంవత్సరానికి గరిష్టంగా రూ.18,000/ మరియు సహాయ కార్మికుడికి రూ. 6000/ వేతన మద్దతును అందించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రామాణిక వీవ్స్ లేబుల్ ప్రత్యేకమైన లోగోతో ప్రతి తెలంగాణ లేబుల్ చేయబడిన ఉత్పత్తికి నేత గుర్తింపుతో రూపొందించబడినది కనీసం నాణ్యత ప్రమాణాలను నిర్ధారిస్తుంది. కావున జిల్లాలోని చేనేత కార్మికులు ఫామ్ ఏ, ఫామ్ బి నింపి వీటితో పాటు వీవర్ , కార్మికుని రెండు ఫోటోలు, ఆధార్ , బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జతచేసి ఈ నెల 25 లోగా చేనేత జోళి శాఖ కార్యాలయం, రూం నెం.ఎఫ్28, మొదటి అంతస్తు నందు సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరములకు 9573730056, 9666922281 ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

# పరిశుభ్రత తోనే రోగాలు దూరం

**చిన్నచింతకుంట, జూలై 18 ప్రభాతవార్త :** పరిసరాల పరి శుభ్రతతోనే రోగాలు దూరమవుతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష తెలిపారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ఆయా కాలనీలలో పర్యటించి నీటి నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటి నిల్వ ఉండే ప్రదేశాలలో లావా ఉత్పన్నం కాకుండా డెమోఫాస్ట్ ద్రవణాన్ని చల్లారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గుంతలోని నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. టైర్లు ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమల కారణంగా డెంగ్యూ , మలేరియా రోగాల బారిన పడతారని అందుకే పరిశుభ్రతను పాటించితే రోగాలు దరి చేరవని ఆరోగ్య సిబ్బంది సూచించారు.


నీటినిల్వను తొలగిస్తున్న ఆరోగ్య సిబ్బంది

# విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్

**పెబ్బేరు, జూలై 18 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. అలాగే, విద్యాధికారులకు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు విష్ణువర్ధన్ రావుకు షోకజ్ నోటీస్ జారీ చేయాలని డిఈఓ అబ్దుల్ ఘనిని ఆదేశించారు. అదేవిధంగా, పెబ్బేరు లోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి గౌడ్, ఎంపీడీవో రోజా, ఏఎంఓ మహానంది, మండల విద్యాధికారి జయరాములు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్

### గణితంపై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి : కలెక్టర్ ఆదర్శ్ సురభి
### స్కూల్ ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్ జారీ చేసిన కలెక్టర్



స్కూల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**గద్వాల టౌన్, జూలై 18, ప్రభాతవార్త:** త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ యస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని గద్వాల నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు అన్నారు. గురువారం రాత్రి గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హనుమంతు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమంతు నాయుడు సమక్షంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బిఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమంతు నాయుడు మాట్లాడుతూ....రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు సమిష్టిగా కష్టపడితే రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు తథ్యమన్నారు. ఓట్లు పెట్టి ప్రజలకు మాట ఇచ్చి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందనీ, ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతున్నారన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని, ప్రజలు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులా బుద్ధి చెప్పాలి అంటే స్థానిక సంస్థల్లో మన బలం, బలగాన్ని పెంచుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అందుకుగాను ప్రతి కార్యకర్త సైనికుల్లా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేసీఆర్ పథకాలు ప్రజల మదిలో యాదిగా, నిండుగా మెండుగా నిలిచి ఉన్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలకు చెప్పుకోవడానికి ఏ ఒక్క పథకం సంపూర్ణంగా అమలు చేసింది లేదని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ పాలనలో అమలైన పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను గుర్తుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, మోనేష్, వెంకటేష్ నాయుడు, కిష్టప్ప, ఎస్.రాము నాయుడు, శేఖర్ నాయుడు, చక్రధర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, బాసు గోపాల్, భరత్ సింహ రెడ్డి, రాజు నాయుడు, తిమ్మప్ప గౌడ్, వీరేష్ నాయుడు, బాసు బొజ్జయ్య నాయుడు, వాల్మీకి నాగరాజు, మాజీ సర్పంచ్ సామెల్, నర్సింహులు, మద్దిలేటి, జమ్మన్న, నాగరాజు, తిమ్మప్ప, ఇంజన్న, నరేష్ గంగన్న, లింగన్న, అంజి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాసు హనుమంతు నాయుడు

# పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలి

**వెల్దండ, జూలై18 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని కొట్ర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రహరీగోడ నిర్మించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ కోరారు. శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పాఠశాలలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నెలకొన్న వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ర్థులకు సరిపడా బెంచీలు ఏర్పాటు చేయాలని, పీఈటిని నియమించాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు కార్తీక్, మల్లేష్, ఆంజనేయులు, నిఖిల్‌రామ్, సిద్దుతోపాటు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సూరభి వెంకటేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థి వేనేపల్లి వంశీ రావు దంపతులు పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష పాడ్స్, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెహ్రూ ప్రసాద్, సీనియర్ నాయకులు అజీమ్, వేనేపల్లి అపర్ణ, నంబి శంకర్, రాజు గౌడ్, జియా, రాజు, ఖలీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు

**వెల్దండ, జూలై 18 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామీణ ప్రాంత యువతీ యువకులకు వందేమాతరం ఫౌండేషన్ శృతిలయ కల్చర్ అకాడమీ మై విలేజ్ మోడల్ విలేజ్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని శృతిలయ కల్చర్ చైర్మన్ చిత్తరంజన్ దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెల్దండ రాచుర్, పెద్దాపూర్, చెర్కూర్, పోతేపల్లి, బొల్లంపల్లి, బైరాపూర్, చెదురుపల్లి, కొట్ర, రాఘాయిపల్లి గ్రామాల్లోని యువతీ యువకులు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోగలరని, ఈ నెల 25న ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను కల్వకుర్తిలోని అక్షరవనంలో అందజేసి ఇంటర్వ్యూలో పాల్గొనాలన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలందించడమే ప్రభుత్వ ధ్యేయం

**అయిజ, జూలై 18, ప్రభాతవార్త :** మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప పేర్కొ న్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మండల మరి పట్టణ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించామని ఇందులో భాగంగానే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి అన్నది కాలంలోనే మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 నుంచి ఇండ్లను మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరిగిందని తెలిపారు అంతేకాక గత ప్రభుత్వం నిరక్ష్యం చేసిన రేషన్ కార్డులను తమ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఇందులో భాగంగానే ఇప్పటివరకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించామని తెలిపారు అంతేకాకుండా రాబోయే మూడున్నర సంవత్సరాలలో ప్రతి పేదవాడికి ఆశయాల ను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దీంతో రాష్ట్ర పురాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు అంతే కాకుండా రాబోవు స్థానిక ఎన్నికల బలోపేతానికి కావలసిన హంగులు ఆర్భాటం చేసే విధంగా చర్యలు చేపట్టి స్థానిక ఎన్నికల్లో చెత్తాచెదుతామని తెలిపారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావల్లి ఆచారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జయన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు కుమార్, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాణమ్మ, కాంగ్రెస్ అధికార ప్రతి మైనర్ బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ, రాజు నారాయణ, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, తిమ్మారెడ్డి ,భాస్కర్ గౌడ్, బడే సాబ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

# ప్రజా పాలనలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు

**ఇటిక్యాల, జూలై 18 ప్రభాతవార్త :** ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని అంతేకాక మహిళలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా క్యాంటీన్ల నిర్వహణ వంటి అనేక రకాల పథకాలను మహిళలకు కేటాయించడం జరిగిందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి, వెంకటేష్ యాదవ్ ప్రజలకు వివరించారు. ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇటిక్యాల ఎర్రవల్లి కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాపాలన ప్రభుత్వంపై చేపడుతున్న సంక్షేమ పథకాలపై రుక్మానందరెడ్డి, వెంకటేష్ యాదవ్, పల్లె సతీష్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, రూ.5 లక్షలతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రైతులకు 2 లక్షల రుణ మాఫీ, రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ కింద ఉచిత ఆరోగ్య సేవలు, తెల్ల కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచితకరెంటు, ధాన్యం అమ్మినరైతులకు వరికి రూ.500ల బోనస్, ఉచిత గ్యాస్ పంపిణీ, కొత్తగా అర్హులైన వారికి రేషన్ కార్డుల పంపిణీ వంటివి ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దేశంలో ఏప్రభుత్వం చేపట్టిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వంలో అన్నివర్గాల వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని అలాగే ఎస్సీ వర్గీకరణ కూడా చేపట్టిందని వివరించారు. ప్రతిపక్షాలు ప్రభు త్వంపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు గ్రహించాలన్నారు. అనం తరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొప్పుల ప్రభాకర్ రెడ్డి, జయచంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, పోతురాజు సోమనాద్రి, నర్సి రెడ్డి, రామచంద్రారెడ్డి, శాంతన్న, అల్లా బకాస్, శేఖర్, వెంకటేష్, బీచుపల్లి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

### ప్రజాపాలనలో మహిళలకు ప్రత్యేక స్థానం
### విలేకరుల సమావేశంలో మండలాల పార్టీ అధ్యక్షులు వెల్లడి

# పాలమూరు బిడ్డే మరో 20 ఏండ్లు ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి భాగం..

రికార్డు సాధించాం. రైతు భరోసా, రుణమాఫీ, కనీస మద్దతు ధర, రేషన్ కార్డు కావొచ్చు.. రైతులు సంతోసంగా ఉన్నప్పుడు తెలంగాణ ఒక పండుగ జరుపుకుంటుంది. ఆర్టీసీలో ఆడబిడ్డకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు వెయ్యి బస్సులిచ్చి కిరాయికి ఇచ్చే విధంగా అవకాశం ఇచ్చాం. 200 యూనిట్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఆడబిడ్డలకు ఇస్తున్నాం. అలాగే జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ లు నడిపించే బాధ్యత ఇచ్చాం. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో వాటిని నిర్వహించే బాధ్యత ఇచ్చాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో కులగణన పూర్తి చేయడం ద్వారా వచ్చే జనగణనలో కులగణన చేసే విధంగా ఒత్తిడి తెచ్చి తలొగ్గే విధంగా చేయగలిగాం. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాం.." అని వివరించారు. వేల కొలువులు ఇవ్వడానికి ముందుకొచ్చామన్నారు. ప్రజాపాలన అంటే తమదేనని అన్నారు. కొల్లాపూర్ అటవీ ప్రాంతంలోని సోదరులు చదువుకోవాలని రూ.200 కోట్లతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించుకున్నామని... హైటెక్ సిటీకి ధీటుగా జటప్రోల్ నిలుస్తోందన్నారు. అలాగే ఇతర దేశాల నుంచి ఎన్నో సంస్థలను తీసుకువచ్చామని... కాస్మొటిక్ ఛార్జీలు, భోజనం ఛార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేని రేవంత్ రెడ్డి తెలిపారు. పాలమూరు బిడ్డ మరో 20 ఏళ్లు ఉంటారని...ఇక్కడ నుంచే పాలన జరుగుతుందన్నారు. పాలమూరు జిల్లా అంటే వలసలు, కూలీల జిల్లా కాదని నిరూపిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.344 కోట్లతో తెలంగాణలోని 3,52,635 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గంలోని 2,671 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ. 6కోట్ల 33 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన, కొల్లాపూర్ నియోజకవర్గంలోని 570 స్వయం సహాయక సంఘాలకు రూ.41కోట్ల61 లక్షల బ్యాంకు రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేసిన, స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యురాలుకు రూ.20లక్షలు ప్రమాద బీమా చెక్కును,స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యురాలుకు రూ.9లక్షల 35వేల 443 లోన్ బీమా చెల్లింపు చెక్‌ను, అనంతరం రూ.344 కోట్ల వడ్డీలేని రుణాలకు సంబంధించిన చెక్కును మంత్రులతో కలిసి స్వయం సహాయక సంఘాల వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించారు.

### కొల్లాపూర్ నియోజక వర్గానికి 500 కోట్లు ఇవ్వండి
### సీఎం రేవంత్ రెడ్డిని కోరిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, జూలై 18 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొల్లాపూర్ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నియోజకవర్గ అభివృద్ధికి 500 వందల కోట్లు ఇవ్వమని కోరారు. శుక్రవారం జట ప్రోలులో జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లా డుతూ రాష్ట్రంలో ఇందిర మ్మ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సాగుతుందని, రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లు మంజూరు కాగా, కొల్లాపూర్ నియోజకవర్గంకి 3500 ఇండ్లు వచ్చాయని, శ్రీశైలం నిర్వాసితులకు పాలమూరు రంగారెడ్డి నిర్వాసి తులకు మరో 3 వేల ఇల్లు మంజూరు చేయాలని అడిగారు. అలాగే నియోజకవర్గంలో పలు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కృషి చేస్తామని అన్నారు. జీవో 98 శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాలని, వాల్మీకి బోయలకు, మాదాసి కురువలకు న్యాయం చేయాలని సీఎంను కోరారు. కొల్లాపూర్ పట్టణానికి 50 లక్షలు, ప్రతి గ్రామానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని అడిగారు. బాచాల హై లెవెల్ కెనాల్, రంగసముద్రం నుండి ప్రత్యేక కెనాల్, సోమశిల ఐకానిక్ బ్రిడ్జి పూర్తి చేయాలని, పెంట్లవెల్లి మండలంలో పిఎసిఎస్‌లో రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని మంత్రి జూపల్లి కోరారు. మంత్రి జూపల్లి కోరిన అంశాలపై జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహాతో సమీక్షించి పూర్తి చేయడానికి కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.


సీఎం సభలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## విద్యా ప్రమాణాలు మరింతగా పెంచాలి

■ దేవరకద్ర ఎంఈఓ బలరాం



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎంఈఓ

**దేవరకద్ర, జూలై 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల విద్యాధికారి (ఎంఈఓ) బలరాం శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. దేవరకద్ర మండల పరిధిలోని హాజిలాపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాల, లక్ష్మిపల్లి, బస్వాయిపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలోని ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను ఎంఈఓ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఖచ్చితంగా రావాలని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా అవసరమైన బోధనాభ్యాసన సామగ్రిని ఉపయోగించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం అమలుకు సంబంధించి ఎఫ్ఆర్ఎస్, యండియం యాప్‌లలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంగా ఏ మాత్రం నిర్యక్ష్యం చేసిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌యం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలి

◆ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ.పరంజ్యోతి

**వడ్డేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ.పరంజ్యోతి విలేకరులతో మాట్లాడుతూ రాజోలి వడ్డేపల్లి, ఐజ మండలాలలో అక్రమంగా ఇసుక రవాణా హైదరాబాద్ పట్టణానికి రవాణా జరుగుతున్నది ఇక్కడ ఉన్నటువంటి జిల్లా ఏడి మైనింగ్ అధికారి పట్టించుకోవడంలేదని ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత చాలా ఉందని ఇక్కడేమో ప్రభుత్వము ప్రకటించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఇవ్వడం లేదు. తుంగభద్ర, కృష్ణ నదులు నీళ్ల రావడం వల్ల ఇసుకకు చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్రమంగా తుమ్మిళ్ల దగ్గర ఉన్నటువంటి రీచ్‌ను అక్రమంగా హైదరాబాద్ తరలిస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి జిల్లామైనింగ్ అధికారిని సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తుమ్మిళ్ళ దగ్గర ఉన్నటువంటి రీచ్ ను ఇసుకను వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు.

## హరినామ సంకీర్తనలో ధన్వాడ భజన బృందం



హరినామ సంకీర్తన చేస్తున్న ధన్వాడ భజన పరులు

**ధన్వాడ, జూలై 18 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో శుక్రవారం ధన్వాడకు చెందిన శ్రీ అలుగుల ఆంజనేయస్వామి భజన బృందం సభ్యులు హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. స్వామి వారి నామాన్ని జపిస్తూ భజనలు చేశారు. భజన బృందం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 9వ సారి హరినామ సంకీర్తనలో పాల్గొన్నట్లు చెప్పారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భజనలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. అధ్యక్షుడు కందూర్ శ్రీనివాస్‌రెడ్డి, ముసిలి నరసింహులు, నీరటి వెంకటయ్య, మేస్త్రి లక్ష్మణ, నర్సింలు, గుండ్లకుంట రాము, రామాంజనేయులు, ఆర్కోటి వెంకట రెడ్డి, వల్కే ఆనంద్ ముత్యంనవీన్, తమ్మలి కృష్ణయ్య, మింత్రీఅంజిలమ్మ, కోతి రాజు, మొదలగువారు హరి నామ సంకీర్తనలో పాల్గొన్నారు.

## మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆత్మకూర్ జూలై 18, ప్రభాతవార్త;** మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిపై మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు మొత్తం నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోకుండా తన అణుంగులను పెంచి పోషించ డమే లక్ష్యంగా పెట్టుకుని ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్న వాకిటి శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని వారుప్రశ్నించారు. నియోజక వర్గంలో భాగంగా నష్టపోయిన ఆత్మకూరు మండలానికి గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ నాయకులు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని కేవలం 18 నెలల పాలనలోనే ఉమ్మడి ఆత్మకూరు మండలానికి సాధించిన అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమా అంటూ వారు సవాలు విసిరారు ఇప్పటికైనా స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వాకిటి శ్రీహరి మంత్రిగా చేపట్టిన నాటినుండి చేసినఅభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం కావాలనిలేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఎన్ని కల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడాలని తమ మంత్రి తమకు పదేపదే వివరిస్తు న్నారని కాబట్టితమ కేవలం అభివృద్ధి పనుల విషయంలో మాత్రమేదృష్టి సారించామని టిఆర్ఎస్‌నాయకులు ఇప్పటికైనా పునాది ఆలోచించి రాజకీయాలు వదిలిపెట్టి నియోజకవర్గం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ మణి వర్ధన్ రెడ్డి నాగేష్ జహంగీర్ రఫీక్‌కోట్ల వెంకటేష్ పిన్నంచర్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి




వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జూలై 18 ప్రభాత వార్త:** దామరగిద్ద మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు పెద్ద మొత్తంలో ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ ఆఫీస్ ముందుధర్నా నిర్వహించారు విద్యార్థులకు సరిపడే తరగతి గదులు మరుగుదొడ్లు నిర్మించాలి. విద్యార్థుల సంఖ్యకుసరిపడే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారు. ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు, మౌలిక సదుపా యాలు కల్పించి విద్యార్థుల అవసరాలు తీర్చాలన్నారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8000 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ సమస్యలు పరిష్క రించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్, ఎమ్మెల్యే కార్యాలయంను ముట్టడించడం జరుగు తుంది అని హెచ్చరించారు. విద్యార్థుల తదితర డిమాండ్లతో డిప్యూటీ ఎమ్మార్వో ప్రవీణ్ కూమార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాహేష్, కన్కప్ప, శివకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యవసర శస్త్రచికిత్సను నిర్వహించి ప్రాణం కాపాడిన యశోద కేర్ వైద్య బృందం

**నారాయణ పేట, జూలై 18 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణ కేంద్రంలోని యశోద కేర్ హాస్పిటల్‌కు రాత్రి 11:30 ప్రాంతంలో ఒకవివహిత మహిళని ప్రాణాపాయ స్థితిలో తీసుకు వచ్చారు. వైద్యుల కథనం మేరకు వివరాలు మండల పరిధిలోని లింగంపల్లి పిల్లిగుండ్ల తాండకు చెందిన వివహిత మహిళ తీవ్ర రక్తహీనత వల్ల షాక్‌కు లోనైనది. ఆమె రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి కేవలం5.6 గ్రాములు మాత్రమే ఉండటాన్ని వైద్యులు గుర్తించారు. హైపోవోలెమిక్ మొదట అబ్డోమెన్, పెల్విస్ అల్ట్రా సౌండ్ పరీక్ష నిర్వహించి యుఎస్‌జి ద్వారాలోపలి నుంచి రక్తస్రావం రావటన్ని గమనించారు. వెంటనే సీఈసీటీ స్కాన్ చేసి పరిశీలించారు. ట్యూబేక్టమి ఆపరేషన్ ఫెయిలైయి, విస్ఫోటనం చెందిన ఎక్టోపిక్ గర్భధారణ, దాదాపు 11,12 సెం.మీ. పరిమా ణంలో పేగులలో రక్తం హిమోపెరిటోనియం ఉందని వైద్యులు తక్షణమే ఆమెను శస్త్రచికిత్స గదికి తరలించి, అత్యవసరంగా విదారిత గర్భ ధారణ తొలగింపు శస్త్రచికిత్స ఎక్స్‌ప్లోరేటరీ లాప రోటమీతో పాటు ఎడమఫలావు, గర్భాశయ నాళంతొలగింపు చేసారు. ఈ శస్త్ర చికిత్స ద్వారా లోపలి రక్తస్రావాన్ని నియంత్రిం చారు. దీంతో ఆ వివహిత మహిళ ప్రాణాపాయ పరిస్థితి నుండి పూర్తిగా కోలు కుంటుందని వైద్యులు తెలిపారు. ఈ అత్యవసర శస్త్రచికిత్సను డా.ప్రీతిరెడ్డి ఎంబిబిఎస్, ఎంఎస్,స్త్రీరోగ నిపుణు రాలు, డా. భారద్వాజ్, ఎండీ నిర్వహించారు. దీంతో వివహిత మహిళ కుటుంబ సభ్యులు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ అండ..

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయం : జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి**



మాట్లాడుతున్న జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి

**బాలానగర్, జూలై 18 ప్రభాతవార్త:** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఓబీసీ జిల్లా చైర్మన్‌తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు 33 శాతంరిజర్వేషన్ కల్పించారని, 33శాతం రిజర్వేషన్‌ను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం 23 శాతం కు తగ్గించిందని, దీనివలన బీసీలు చాలా నష్టపోయారని పేర్కొన్నారు. అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీల రిజర్వేషన్ తగ్గించినప్పుడు నోరు తెరవని బిఆర్ఎస్ నాయకులు, నేడు బీసీల పట్ల దొంగ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. ఇందిరా పార్క్‌లో ధర్నా చౌక్‌ను ఎత్తేసిన పార్టీ, అదే ధర్నా చౌక్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పునః ప్రారంభం చేశాక, అదే ధర్నా చౌక్‌లో మొన్న బిఆర్ఎస్ నాయకులు ధర్నా చెయ్యడం హాస్యాస్పదం అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామన్నారని, మైనారిటీలకు 12 రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఇలా మోసం చేసిన పార్టీని ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఆయన తెలిపారు. బీసీ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిలకు బీసీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షులు యాదయ్య, బీసీ మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ నీటి వాటా అడిగితే అరెస్టులా

◆ స్వరాష్ట్రంలో కూడా తప్పని నీళ్ల పోరాటం ◆ సాధన సమితి నాయకులు మధుగం కాశన్న యాదవ్, పెరుమాళ్ల శ్రీనివాస్



అరెస్ట్ అయిన సాధన సమితి నాయకులు

**చిన్నంబావి, జూలై 18 ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణలో కృష్ణా నది నీటి వాటకై ఏళ్లుగా పోరాడుతున్న స్వరాష్ట్రంలో కూడా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు తప్పడం లేదని కృష్ణా నదిపై వెల్టూరు గుందిమల్ల బ్యారేజ్ కం రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టే దాకా పోరాటం కొనసాగుతుందని వెల్టూరు గుందిమల్ల సాధన సమితి నాయకులు మధుగంకాశన్నయాదవ్, పెరుమాళ్‌శ్రీనివాస్, పెరుమాల తిరుపతయ్య, మద్దూరు నాగరాజులు అన్నారు. శుక్రవారం చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్లో సాధన సమితి నాయకులను సీఎం రేవంత్‌రెడ్డి మీటింగ్ సందర్భంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనే నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ పోరాటం సాగిందని, అందులో భాగంగానే వనపర్తి, గద్వాల జిల్లాల పరిధిలో గొందిమల్ల, వెల్టూరు దగ్గర రోడ్డు కం బ్యారేజ్ నిర్మించి 50 టీఎంసీల సాగునీళ్లను వాడుకునే వేసులుబాటు ఈ ప్రాంతంలో ఉందని అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం ఉపయోగించుకుని దక్షిణ తెలంగాణలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రకారం కృష్ణానది వాటా 512 టీఎంసీల నీటిలో 50 నుండి 100 టిఎంసీల నీళ్ల ను వాడుకోవడానికి అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే నిర్మించాలని వారుడిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టంలో లేని గోదావరి నీటిని బనకచర్ల ఎడ్ రెగ్యులేటర్ వరకు తరలించే కొత్త ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుందని, తెలంగాణ సైతం ఈ వెల్టూరు గుందిమల్ల బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టివాటా నీటిఉపయోగానికి ముందుకు సాగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటికే అల్లంపూర్ల్ రోడ్ నుండి వయా కొల్లాపూర్, లింగాల మీదుగా నేషనల్ హైవే సైతం డిమాండ్ చేయడంతో సర్వే నిర్వహించారని జాతీయ రహదారి నిర్మాణం కూడా త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాశన్న యాదవ్, పెరుమాళ్ల శ్రీనివాస్, పెరుమాళ్ల తిరుపతయ్య, మద్దూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ బీసీ కాలనీలో డ్రైడే స్వచ్ఛతా కార్యక్రమాలు




భూత్పూర్‌లో డ్రైడే నిర్వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది

**భూత్పూర్, జూలై 18, ప్రభాతవార్త:** ప్రతీ శుక్రవారం మున్సిపాలిటీ సానిటేషన్ విభాగం నిర్వహించే ఫ్రైడేడ్రైడేను శుక్రవారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదోవార్డు బీసీకాలనీలో నిర్వహించారు. కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సానిటేషన్ సిబ్బంధి, స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్, మున్సిపల్ సూపరిన్‌టెండెంట్ నర్సింహులు, వార్డు ఆఫీసర్ కుర్మయ్య ఇతర అధికారులు, సిబ్బంధి, పీహెచ్‌సీ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఉద్యోగులు డ్రైడేలో పాల్గొన్నారు. వార్డులోని ప్లాస్టిక్ కవర్లను తొలగిస్తూ రోడ్డు కిరువైపుల చెత్తాచెదారాలను తొలగించారు. మురుగునీళ్లు, నిల్వ ఉన్న నీటిపై డిడిటీ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ నూరుల్ నజీబ్ మైక్ ద్వారా అనౌన్స్ చేస్తూ వార్డులు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కాలనీవాసులకు సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అమరచింతలో పారిశుద్ధ్య పనులను చేపట్టిన మున్సిపల్ అధికారులు

**అమరచింత జూలై 18, ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎనిమిదో వార్డులో నిర్వహించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను కంప చెట్లను తొలగించారు. డ్రైనేజ్లను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్‌చల్లారు. అలాగే మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనంలో వేయాలని ఆయన కోరారు. అలాగే ఇందిర మైండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్‌చేయని వారిని వెంటనే ఇండ్లు నిర్మించుకోవాలనిలబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ ప్లాంటేషన్ పనుల పరిశీలన

**నవాబుపేట, జూలై18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులను శుక్రవారం అధికారులు జయరాం నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా, అధికారులు మొక్కలు నాటే ప్రదేశాలను, నర్సరీలను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ పరిశీలనలో భాగంగా, అధికారులు మొక్కలు నాటే ప్రదేశాలను, నర్సరీలను సందర్శించారు. అధికారులు పనుల పురోగతిని సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంచడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా, ప్రతి గ్రామంలో కనీసం వెయ్యి ముక్కలు నాటేవిధంగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాంనాయక్ అన్నారు. అనంతరం మండల కేంద్రంలోనిశాఖ గ్రంధాలయాన్నిసందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నసీరుద్దీన్, ఏపీఓ జ్యోతి, లైబ్రరీ అసిస్టెంట్ రమేష్, ఎఫ్ఎలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

## గెలుపుకు బీఆర్ఎస్ శ్రేణులు కృషిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపు

**భూత్పూర్, జూలై 18, ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల తన క్యాంపు కార్యాలయమైన భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో ఏర్పాటు చేసిన మూసాపేట మండలం జానంపేట గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ముఖ్యసమావేశంలో ఆల మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని సూచించారు.

## స్వామీజీ ఆశీస్సులు అందుకున్న రమేష్‌చారి

**మల్దకల్ జూలై18 ప్రభాతవార్త:** అఖిలభారత బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని నరసారావు పేట లో ఇటీవల సన్మానింపబడి జీర్ణ దేవాలయ ఉద్ధారక బిరుదును పొంది ప్రశంసా పత్రం అందుకున్న శ్రీస్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు రమేష్ చారిని ఉత్త రాది మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారు మహబూబ్నగర్‌లో శుక్రవారం శ్రీ మూల రాముని పూజ అనంతరం ఆశీస్సులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు ఉన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**మానవపాడు, జూలై18 ప్రభాతవార్త:** జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శాకాంబరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగులాంబ దేవి అమ్మవారు, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దర్శించుకుని పూజలు చేశారు. అధికారులు, అర్చకులు, ఆలయ ఈవో పురెందర్ కుమార్ ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే భక్తులకు స్వామి, అమ్మవార్ల ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు సప్త భజన ప్రారంభం

**మల్దకల్ జూలై18, ప్రభాతవార్త:** శ్రీస్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానము , మల్దకల్ ఆలయంలో సప్తహా భజన కార్యక్రములు బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి, శాసనసభ్యులు, గద్వాల గారిచే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించబడును, భక్తులు, పురవాసులు, గ్రామపెద్దలు, మీడియా మిత్రులు అందరు హాజరుఅయి విజయవంతం చేయగలరని మనవి చేస్తున్నాము.

## మండలానికి రానున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**కోయిలకొండ, జూలై18 ప్రభాతవార్త:** కోయిలకొండ మండలంలో నేడు నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి పర్యటించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్ గౌడ్, పేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ఎం.రామస్వామిలు తెలిపారు. శుక్రవారం వారు మండల కేంద్రమైన కోయిలకొండలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అంకెళ్ళ, రాంపూర్, కోయిలకొండ సబ్ స్టేషన్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, ఇందిరా మహిళా శక్తి సంబరాలు తదితర కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటారని వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర బ్యాండ్ వాయిద్యా కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

**ఊట్కూర్, జూలై 18 ప్రభాతవార్త:** ఉట్కూరు మండలంలోని పెద్ద పొర్ల గ్రామానికి చెందిన జి. శ్రీనివాస్ రాష్ట్ర వాయిద్యా, బ్యాండ్ కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడిగా గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో నారాయణపేట జిల్లాకు స్థానం లభించడం పట్ల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉట్కూరు మండల నాయకులు శ్రీనివాస్‌ను సన్మానించారు.

## రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం

జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హన్మంతు

**నారాయణపేట టౌన్, జూలై 18 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణలో అనుసరించిన రోస్టర్ విధానంతో ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హన్మంతు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై మండిపడ్డారు. విశ్వవిద్యాలయంలో భర్తీ చేసిన35అధ్యాపకుల పోస్టుల్లో మాలలకు ఒక్కటి దక్కలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఒక వర్గాన్ని వెనకేసూ మాలల గొంతు కోశారన్నారు. వర్గీకరణ విధానంలో మార్పులు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. పోస్టులు 50ఉంటే ఈడబ్ల్యూఎస్ రెడ్డిలకు 5వస్తే మాలలకు రెండు మాత్రమే, ఒకటి లేడీస్ ఒకటి జెంట్స్‌కు వస్తున్నాయి అన్నారు. రోస్టర్ విధానాన్ని మార్చకుంటే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలోని మాలలు ఏకమై తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత

**మద్దూర్, జూలై18 ప్రభాతవార్త:** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా నిడ్జింత వాగు నుండి ఇసుక తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో టాస్క్‌ఫోర్స్ మద్దూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిర్జింత గ్రామ శివారులో నాలుగు ట్రాక్టర్లను ఒకజెసిబి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## పిఆర్‌టియు సభ్యత్వ కార్యక్రమం

**మద్దూర్, జూలై 18 ప్రభాతవార్త:** పిఆర్‌టియు మండల కమిటీ సభ్యత్వ కార్యక్రమం శుక్రవారం పిఆర్‌టియు అధ్యక్షుడు భాస్కర్ ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. దోరేపల్లి, గుండె నాయక్ తండ, పల్లెర్ల, పల్లెర్లతండా, నర్సాపూర్, హాజీపూర్, దమ్‌గన్‌పూర్ ఆయా గ్రామాల్లో సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు సబబు కాదు

**మానవపాడు, జూలై 18 ప్రభాతవార్త :** సర్పంచులను ముందస్తు అరెస్టు చేయడం సబబు కాదని ఉండవల్లి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు సురవరం లోకేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా ఎస్సై శేఖర్ సమక్షంలో వారిని ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సర్పంచుల పదవీ కాలంలో చేసిన పనులకు పెండింగ్ బిల్లులు విడుదల చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో కంచుపాడు శేషన్ గౌడ్, ఈదన్న తదితరులు ఉన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందివ్వాలి

**నారాయణపేట టౌన్, జులై 18 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధరకనుగుణంగా పరిహారం అందివ్వాలని కోరుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. దీక్షలను ద్దేశించి భూ నిర్వసితుల గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మస్నందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన మన ప్రాంతానికి ప్రాజెక్టు తప్పనిసరి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందివ్వాల్సిందే అదే సందర్భంలో ప్రాజెక్టు కోసం భూములిస్తున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం కూడా అందివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం దేననన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 14లక్షల రూపాయల పరిహారం ఆమోదయోగ్యం కాదన్నారు. ఆ డబ్బుతో నేడు ఎకరం భూమి ఎక్కడ కూడా కొనలేని పరిస్థితి అన్నారు. ప్రాజెక్టుతో నీటి వసతి పెరగడం వలన భూముల ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. మార్కెట్ ధర ప్రకారం బేసిక్ ధర నిర్ణయించి దానికి మూడురెట్లు పెంచి ఇవ్వాలనిడిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టాన్నిఅమలు చేసిన వాళ్ళం అవుతామన్న సంగతి ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఈ దీక్షలను మన రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరిఎమ్మెల్యే పర్ణికమ్మ సందర్శించి రైతులకు న్యాయమైన పర్యాయం అదేవిధంగా చూడాలని కోరారు. దీక్షలలో బాపూర్, చిన్నపొర్ల, పెద్ద పొర్ల, గ్రామస్తులు పాల్గొన్నారు. దీక్షలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ విరమింప చేశారు. కార్యక్రమంలో కాశప్ప, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

**దేవరకద్ర, జూలై18 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమేధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు, అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు అందరికీ పదవులు వెతుక్కుంటూ వస్తాయని, ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విభేదాలు వీడి అందరూ కలిసి పనిచేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై. శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శాకాంబరీ దేవిగా జోగులాంబదేవి దర్శనం

◆ వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో ప్రత్యేక అలంకరణ



**మానవపాడు, జూలై 18 ప్రభాతవార్త:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదో శక్తి పీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర క్షేత్రం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఆషాడ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని జోగుళాంబ అమ్మవారుశాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అధికారులు, ఆలయ అర్చకులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## రూ.1,00,116 విరాళాన్ని అందజేసిన భక్తుడు

**మానవపాడు, జూలై 18 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాల అన్నదాన కార్యక్రమానికి ఓభక్తుడు విరాళాన్ని అందజేశాడు. ఆంధ్రప్రదేశ్, గుంటూరుకు చెందిన విజయ్ శైలేంద్ర దేవస్థానం నందు అన్నదానం నిర్వహణకు శుక్రవారంరూ.1,00,116లను ఆలయఈవో పురేందర్‌కుమార్‌కు ఆలయ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళానాయకురాలు నాగశిరోమణి తదితరులు ఉన్నారు.

## జటప్రోలు మదన గోపాలస్వామిని దర్శించుకున్న సీఎం



మదన గోపాలస్వామిని దర్శించుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి

**కొల్లాపూర్, జూలై18 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో శ్రీమదన గోపాలస్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జటప్రోలులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయడానికి హాజరైన సీఎం చారిత్రక పురాతన ఆలయమైన శ్రీమదన గోపాల స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో సీఎం పేరిట అర్చన చేసిన అర్చకులు ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ పూజారులు ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆలయ చరిత్రను పూజారులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, డా. వాకిటి శ్రీహరి, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ మల్లు రవి, జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బిజెపి నాయకులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావును కలిసి సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, జూలై18 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ను హైదరాబాదులోని తన కార్యాలయంలో నారాయణ పేట బిజెపి మాజీ కౌన్సిలర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ సత్య రఘుపాల్‌రెడ్డి ఉమేష్, మార్కండేయ, విమల అంజియాదవ్, కలిసి పుష్ప గుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు రాకతో బిజెపి మరింత పటిష్టంగా ఏర్పడి రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని తెలియజేశారు.

## ఊట్కూర్‌లో భారీ వర్షం

**ఊట్కూర్, జులై18 ప్రభాతవార్త:** ఊట్కూరు మండలంలోని పలు గ్రామాలలో గురువారం రాత్రి భారీవర్షం కురిసింది. ఈ వర్షానికి పొలాలలో రైతులు వేసిన కంది, పెసరు, పత్తి వంటి పంటలకు మేలు చేస్తుందనిఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉట్కూరు మండల రైతులు ఎక్కువ వర్షధార పంటలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులు నిండాలని వారు కోరుకుంటున్నారు.

## గద్వాల జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి



జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు సంధ్య బాబు

**ఇటిక్యాల, జూలై18 ప్రభాతవార్త :** మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేసి జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తయారు చేసుకుందామనిజవహర్ బాల్ మాంచ్ జిల్లా అధ్యక్షులు సంధ్య బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు రిషికేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాలజిల్లా జవహర్ బాల్‌మాంచ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు డ్రగ్స్ రహితపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా జవహర్ బాల్‌మాంచ్ అధ్యక్షులు సంధ్యబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలలుగా పేరుకుపోయిన డ్రగ్స్ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తయారు చేసుకునే విధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోవిద్యార్థులను ఉపాధ్యాయులనువారి తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్‌ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జులై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్‌ను జిల్లా అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్‌మంచ్ జిల్లా అధ్యక్షుడు సంధ్య బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాబురావు, ఆయా మండల జవహర్ బాల్ మంచ్ అధ్యక్షులు రాజేష్, మోహన్, నరసింహ తదితరులు ఉన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి

● ఎఎస్ఐ సురేందర్ బాబు

**కృష్ణ, జూలై 18 ప్రభాతవార్త:** కృష్ణ మండలం, గుడేబల్లూర్ టైరోడ్ జంక్షన్ వద్ద ప్రజలకు ఎఎస్ఐ సురేందర్‌బాబు ఆధ్వర్యంలో కృష్ణ పోలీసులు పలు సామాజిక అంశాలైన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్‌నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ సురేందర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మత్తు పదార్థాల వినియోగం యువతలో పెరుగుతుంది. ఇది వారి శారీరక మానసిక ఆరోగ్యాన్ని హాని చేస్తుంది, మత్తు పదార్థాల వ్యసనం కారణంగా కుటుంబం ఉద్యోగం భవిష్యత్తు అన్నింటి మీద ప్రభావం పడుతుంది కవున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగాఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసకారాదని ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని, అలాంటి వాటిజోలికి వెళ్లకుండా ఆదిలోనేతుంచేయాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్‌కి వచ్చి పోయేటప్పుడు ఏమరపాటుగా ఉంటే మనకు తెలియకుండానే దొంగతనాలు చేస్తున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలునడపరాదని ప్రతి ఇంట్లో పెద్ద పెద్దవాళ్లకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పోలీసులు, ప్రజలు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## గురుకులం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పురుగుల బియ్యం వస్తే వెంటనే స్టాక్ పాయింట్‌కు పంపించాలి : ఎంపిడిఓ చంద్రశేఖర్



బియ్యం స్టాక్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఓ చంద్రశేఖర్

వార్త ఎఫెక్ట్

**లింగాల, జూలై 18 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు పురుగుల బియ్యం రావడం చాలా బాధాకరమని, ఒక వేళ అలా వస్తే వెంటనే సివిల్ సప్లై గోదాంకు తరలించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ పాఠశాల ప్రిన్సిపాల్‌ను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను "గురుకుల పాఠశాలకు పురుగుల బియ్యం సరఫరా" వార్తకు స్పందించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ జూన్ నెలలో 70 క్వింటాళ్ల పురుగుల బియ్యం వస్తే, అందులో దాదాపుగా 30 క్వింటాళ్ల పురుగుల బియ్యం విద్యార్థులకు వంట చేసి పెట్టడం సరికాదన్నారు. అనుకోకుండా విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయితే పరిస్థితి ఏమిటిని ప్రశ్నించారు. అదే విధంగా వంట గది, స్టాక్ రూమ్, డైనింగ్ హాల్ పరిశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు. వానాకాలం దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. గురుకుల పాఠశాలకు వచ్చిన పాఠశాలకు జూన్ లో 70 క్వింటాళ్ల పురుగుల బియ్యం వచ్చినట్లు, అందులో 30 క్వింటాళ్ల పురుగుల బియ్యం వాడుకోగా, మిగతా పురుగుల బియ్యం అచ్చంపేట సివిల్ సప్లై గోదాంకు తరలించినట్లు ఎంపిడిఓకు ప్రిన్సిపాల్ వివరించారు. ఇక నుంచి పాఠశాలకు నాణ్యత లేని బియ్యం తీసుకురాకూడదని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

◆ డీఈఓ, ఎంఈఓ, టీచర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి ◆ పిడిఎస్‌యూ జిల్లా నాయకులు గౌస్, వెంకటేష్

**నారాయణపేట టౌన్, జూలై 18 ప్రభాతవార్త:** ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ టీచర్, లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడుగౌస్ ,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వగ్రౌండ్ హైస్కూల్ గేటు ముందు విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 3609 పాఠశాలలు ఉన్నాయని ఐదు తరగతులకు గానుఒకే టీచర్ ఉన్న 4202పాఠశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉపయోగాలు లేని పాఠశాలలు, రక్షిత మంచినీళ్లు లేని పాఠశాలు, కంప్యూటర్లు లేని పాఠశాలలు అనేకం ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో 29 జిల్లాలలో డీఈఓ పోస్టులు లేవని 539 మండలాలలో ఎంఈఓ పోస్టులు కేటాయించకుండానే విద్యా సంవత్సరం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు లేరనే సాకుతో 2000 పాఠశాలలను మూసి వేస్తున్నారని సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తే ప్రభుత్వ విద్యను ఎవరు కాపాడుతారన్నారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలలో విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యం లేవని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ఏవిధంగాఅవుతుందని ప్రశ్నించారు. అప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మహేష్, నందిని, సురేష్, వైష్ణవి, వరలక్ష్మి, వెంకటేష్, మహేష్, గణేష్, విద్యార్థులు ఉన్నారు.

## ఓట్లు, సీట్ల కోసమే ఆసుపత్రిని పావుగా వాడుకుంది బిఆర్ఎస్

● ఈ ప్రాంత అభివృద్ధిపై బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి లేదు
● త్వరగా వంద పడకల ఆసుపత్రుని అందుబాటులోకి తెస్తాం
● ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**మానవపాడు, జూలై18 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని గత పదేళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను మభ్యపెడుతూ కేవలం ఓట్లు, సీట్ల కోసమే వంద పడకల ఆసుపత్రిని పావుగా వాడుకుని లబ్ధి పొందింది తప్ప ఈ ప్రాంత అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని గత బిఆర్ఎస్‌పై ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన అలంపూర్ చౌరస్తాలోని నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వందపడకల ఆసుపత్రికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ ఇంచార్జీ మంత్రి అయిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం ఆసుపత్రుని పరిశీలించినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మందికి మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అందాల్సిన ఆసుపత్రి ఇలా శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరమన్నారు. 2018 తాను ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో మంజూరు అయినటువంటి ఈ ఆసుపత్రి నత్త నడకగా సాగి ఈ ప్రాంత ఆరోగ్య యోగ క్షేమాలకు కాకుండా ఓట్లు, సీట్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగాప్రారంభం చేశారన్న సంగతిని గుర్తు చేశారు. ఎలాంటి డాక్టర్లను మందులను, పరికరాలు లేకుండా శిథిలావస్థకు వచ్చిన సందర్భంలో ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి సహకారంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామన్నారు. ఇంకా ఆసుపత్రికి అవసరమైన ఎక్విప్‌మెంట్ వైద్య సిబ్బందిని నియమించాలని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలందరి సమన్వయంతో నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలంపూర్ నియోజకవర్గంలో చేసుకొనే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ సయ్యద్, వినోద్‌కుమార్, జోగులాంబ దేవాలయ కమిటీచైర్మన్ కొంకలనాగేశ్వర్‌రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



ఎదుల, రేవల్లి రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** రూ. 25 కోట్లతో నిర్మించనున్న రేవల్లి, అనంతపురం, ఏదుల, తీగలపల్లి రోడ్డును వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్‌కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి, గోపాల్‌పేట, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామరగిద్ద మండల అభివృద్ధికి సహకరించాలి



ఎంపి డికె అరుణకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జూలై 18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలానికి చెందిన బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు మహబూబ్‌నగర్ ఎంపీ డికే అరుణను కలిసి స్థానిక సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మండలంలో సిసి రోడ్లు, డ్రైనేజీ లను మంజూరు చేయాలని అలాగే దామరగిద్ద మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ, అంబేద్కర్ చౌరస్తాలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంజీవ్ కుమార్‌గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు శ్యాంప్రసాద్, భీంప్ప పాల్గొన్నారు.

## నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనున్న మంత్రి

**కృష్ణ, జూలై18ప్రభాతవార్త:** మక్తల్ మండలంలో గల్శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు తెలంగాణరాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవా మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మండల తహసిల్దార్ జె.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులుతప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పేర్కొన్నారు. కృష్ణ మండలంలో మొత్తం 202 కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు, అదనపు సభ్యులను చేర్చిన 1420 పాత రేషన్ కార్డుల పంపిణీ కూడా ఉంటుందని అర్హులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డులు పొందగలరని మండల తహసిల్దార్ కోరారు.

## కోవర్టులు పార్టీ వీడినందుకు సంతోషం

- జడ్చర్లలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

**జడ్చర్ల, జూలై 18, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, 7వ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి బిఆర్ఎస్‌పార్టీని వీడి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో జడ్చర్ల బిఆర్ఎస్ పట్టణ యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జడ్చర్ల పట్టణ పరిధిలోని పాత బజార్ గాంధీ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సుభాన్ మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ స్వలాభం కోసం పార్టీ మారిందని ఆరోపించారు. మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి వల్ల కౌన్సిలర్లుగా గెలిచారని పేర్కొన్నారు. పార్టీకి పట్టిన శని వదిలిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 7వ వార్డు కౌన్సిలర్ ఉమాదేవి ఏ రోజు కూడా వార్డులో పర్యటించి అభివృద్ధి చేసిందేమీ లేదని అన్నారు, మాజీ సర్పంచ్ గుండు వేంకటేశ్ తన భూములను కాపాడుకోవడానికి సమయం సరిపోదని ఘాటుగా వ్యాఖ్యానించారు. నాలుగు సంవత్సరాల కౌన్సిలర్‌గా వుండినాలుగు తట్టలు మట్టి పోయలేదని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో కోవర్టులతో లక్ష్మారెడ్డి ఓటమి పాలయ్యారని పేర్కొన్నారు. అంజిబాబు మాట్లాడుతూ నలుగురు పార్టీ నుంచి పోతే నష్టం ఏమి లేదని అన్నారు. స్వలాభం కోసం వచ్చిన వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారు పార్టీకి ద్రోహం చేశారని ఆయన అన్నారు.

## శ్రీసాయి కళాశాలలో ఓపెన్ ఇంటర్ ప్రారంభం

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : ప్రిన్సిపాల్ రామకృష్ణ

**నారాయణపేట ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** చదువును మధ్యలో చేసిన విద్యార్థులు ఓపెన్ ఇంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నారాయణపేట శ్రీసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ శుక్రవారం శ్రీసాయి కోఅప్ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్ కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విడుదల చేయడం జరిగింది. ఓపెన్ ఇంటర్లో అడ్మిషన్ పొందే విద్యార్థినీ విద్యార్థులు ఎంపిసి, బిపిసి, సిఈసి, హెచ్ఇసి, ఎంపిసి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో శ్రీ సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

◆ ప్రతి పేదవాడికి ఇళ్లు ఉండాలన్నదే కాంగ్రెస్ కల
◆ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పేద వాడికి ఇళ్లు ఉండాలన్న ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. గత పది ఏండ్లు ఒక్కటి అంటే ఒకటి ఇల్లు మంజూరు చేయకుండా ప్రజలను ఇబ్బందికి గురి చేస్తే, ప్రజా ప్రభుత్వంలో 3500 ఇండ్లు మంజూరు చేశారన్నారు. అందులోభాగంగా నారాయణపేట మండ లంజాజాపూర్ గ్రామంలో 53 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. ఇండ్లకు భూమి పూజచేసి నిర్మాణం ప్రారంభించారు. వాటిలో బేస్మెంట్ నిర్మాణం పూర్తి అయిన రెండు ఇండ్లకు లబ్ధిదారుల ఖాతాల్లో లక్ష రూపాయలు డబ్బులు జమ కావడం జరిగిందన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో జాజాపూర్ గ్రామంలోనే మొదటి బిల్లులు మంజూరు కావడంతో గ్రామ ప్రజలుహర్షంవ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట్ల రవీందర్‌రెడ్డి, ఆలుగడ్డ కాంతు కుమార్, నీలి రాములు, నవీన్ గౌడ్, ఆలుగడ్డ రవి, బాలగారి నర్సిములు, వడ్ల గోవిందు, శేషప్ప, వెంకటేష్, శ్రీధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

◆ ప్రభుత్వ వైద్యాధికారి ప్రశాంత్



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి ప్రశాంత్

**లింగాల, జూలై18 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి ప్రశాంత్ అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలో బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధులబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, మురుగునీటి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు పరిశుభ్రంగాఉండడం వల్లసీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించిన మాజీ సర్పంచ్



రోడ్డు సౌకర్యం కల్పిస్తున్న మాజీ సర్పంచ్

**నారాయణపేట ప్రతినిధి, జూలై18 ప్రభాతవార్త:** నారాయణపేట మండలంలో ఊటకుంట తాండ గ్రామం నుండి కోటకొండ గ్రామానికి వెళ్లే మట్టిరోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో అక్కడక్కడ గోతుల మయంగా ఉండగా తాండ వాసులు ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదు చివరికి తాండ ప్రజలు పెద్దలు, యువకులు, విద్యార్థులు అందరూ మాజీతాజా ఊటకుంట తాండ, సర్పంచ్ సీతమ్మ, వెంకట్‌నాయక్‌లను కలిసి విన్నవించగా తక్షణమే తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతులను చేయించడం జరిగింది. ఇందుకుగాను గ్రామప్రజలు మాజీ సర్పంచ్ సీతమ్మ, వెంకట్ నాయక్‌లను అభినందించడం జరిగింది.

## ఇళ్ల నిర్మాణానికి ముడిసరుకు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

పారదర్శకంగా జరగాల్సిందిగా, ప్రతి ట్రాక్టర్ పంపిణీకి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు చేసి, తగిన రికార్డులను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అవసరమైన ఇసుక, మట్టి వంటి నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు కనిష్ట ధరలకు అందజేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులుఈ వనరులను వినియోగించుకొని, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఏ.డి. మైన్స్ వెంకట రమణ, డిపిఓ నాగేంద్రం, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి, భూగర్భ జల శాఖ అధికారి మోహన్‌రావు, ఉద్యానశాఖ అధికారి అక్బర్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంతో పట్టణ వాసులు ఇక్కట్లు

కొత్త జంబో విద్యుత్ నియంత్రికను బిగించిన విద్యుత్ యంత్రాంగం

**మక్తల్ టౌన్, జూలై18 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో రోజంతా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పట్టణంలో ఉన్న దుకాణ వ్యాపారస్తులు, వాటర్ ప్లాంట్‌లు, జిరాక్స్ దుకాణాలు, హోటలలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, గృహాలలో విద్యుత్ అంతరాయం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది. పాత పిటిఆర్ పాడైపోవడంతో దాని స్థానంలో దాదాపు కోటి విలువ చేసే కొత్త నియత్రిత ను అమర్చారు. మక్తల్‌లో విద్యుత్ నియంత్రిక పనులు ముమ్మరంగా పనులు కొనసాగాయి. జిల్లా స్థాయి మండల స్థాయి విద్యుత్ అధికారులు అందరూ దగ్గరుండి పనులు పూర్తి చేయడంతో పని పూర్తయింది. రాత్రి వరకల్లా విద్యుత్ తిరిగి రావడంతో వినియోగ దారులు ఊపిరిపీల్చుకున్నారు. డిఈ నరసింగరావు, ఏడి నాగేందర్, ఏఈ రామకృష్ణ పర్యవేక్షణలో పనులు పూర్తి చేశారు.



నియంత్రిక బిగిస్తున్న విద్యుత్ యంత్రాంగం